పత్రికాప్రకటన కాకినాడ, సెప్టెంబర్ 29, 2018.

**కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి రూ. 22 కోట్లు**

**మాతా శిశు విభాగంలో అదనంగా 70 పడకలు**

**నూతన ట్రామా కేర్ సెంటర్ మరియు సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్.**

కాకినాడ ప్రభుత్వాసుపత్రి అభివృద్ధిలో భాగంగా రూ. 22 కోట్ల వ్యయంతో వివిధ పనులు చేపడుతున్నట్లు జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. శనివారంనాడు కాకినాడ కలక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ఆసుపత్రి వార్డుల ప్రత్యేక అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ ఈ పనులలో భాగంగా ఆసుపత్రిలో మాతా శిశు విభాగంలో 70 అదనపు పడకల సౌకర్యం కల్పించడంతో పాటు నియోనేటల్ విభాగంలో ఎస్ఎన్‌సియు యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు కలక్టర్ తెలిపారు. ఆసుపత్రి లో 1.90 కోట్ల వ్యయంతో పెడియాట్రిక్ మరియు గైనికాలజీ బ్లాకులలో మరమత్తులు 2.50 కోట్లతో సర్జికల్ బ్లాక్‌లో మరమత్తులు 1.13 కోట్లతో మెడికల్ బ్లాక్ ఆధునీకరణ, 1.50 కోట్ల వ్యయంతో ఓపివి బ్లాక్ మరమత్తులు పనులు వున్నాయని అన్నారు. వీటితో పాటు నూతనంగా ఆసుపత్రిలో ట్రామా కేర్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో వచ్చినటువంటి మురుగు శుద్ధి కోస ం ఒక ప్రత్యేక సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తారని, ఆసుపత్రి అంతా అగ్నిమాపక పరికరాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు కలక్టర్ తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులలో మరమ్మత్తులు, రంగరాయా మెడికల్ కాలేజి, మెడికల్ బ్లాకులు మరమత్తులు కూడా చేపట్టనున్నట్లు కలక్టర్ తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా సివిల్ వర్క్సకు అదనంగా మరో 6 కోట్ల రూపాయలు వ్యయంతో మెడికల్ ఎక్విప్‌మెంట్ కూడా సమకూర్చనున్నట్లు కలక్టర్ తెలిపారు. ఈ మెడికల్ ఎక్విప్‌మెంట్‌కు అవసరమైన ప్రతిపాదనలు ప్రత్యేకాధికారులు స్వయంగా పరిశీలించి, ఈ పరికరాల ద్వారా ఎక్కువ మందికి వైద్యం అందించడం, పరికరాల వినియోగంలోనికి తీసుకురావడం, సాంకేతిక సిబ్బంది అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఆసుపత్రికి ప్రతిపాదించిన పనులన్నిటినీ నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించి పనులు మొదలు పెట్టాలన్నారు. ఈ పనులను చేపట్టడానికి అవసరమైన టెండర్ల ప్రక్రియ కూడా సిద్ధం చేయాలన్నారు.

ఈ సమావేశంలో జేసి-2 సిహెచ్.సత్తిబాబు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.యం.రాఘవేంద్రరావు, రంగరాయ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. మహాలక్ష్మి, జిల్లా పరిషత్ సిఇఓ విద్యా సాగర్, డ్వామా పిడి జి.రాజకుమారి, డిపిఓ ఆనంద్, పంచాయతీరాజ్ ఎస్ఇ నాగరాజు, ఆర్ అండ్ బి ఎస్ఇ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**నూతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ** :- కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో మౌలిక సదుపాయాల, వైద్య పరికరాలు సమకూర్చి రోగులకు మెరుగైన సేవలు అందించే చర్యలలో భాగంగా నూతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీని నియమిస్తూ జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా శనివారం ఆదేశాలిచ్చారు. నూతన కమిటీ ఛైర్మన్ డా. బాదం మాధవరావు, కమిటీ సభ్యులుగా శంకురాత్రి ఫౌండేషన్‌కు చెందిన డా. చంద్రశేఖర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డా.చాగంటి కోటేశ్వరరావు, కాకినాడ సెఫ్ ఆసుపత్రికి చెందిన డా.ఆనంద్, రమ్యా ఆసుపత్రికి చెందిన డా.ప్రభావతి, సోషల్ వర్కర్ బొడ్డు వెంకటరమణను కమిటీ సభ్యులుగా కలక్టర్ నియమించారు. నూతన కమిటీ సమావేశం అక్టోబర్ మొదటి వారంలో ఏర్పాటు చేసి ఆసుపత్రి అభివృద్ధి ప్రతిపాదనలు చర్చించనున్నట్లు కలక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు.

( సమాచార శాఖ చే జారీ )